| HOU/WR GL/1121/9 28233,NH L/WRGL/1 221/93395 9,B.O.: Warangal | **Mrs. Ponaka Swarupa D/o Muthaiah Ponaka** H No 1 110 10 19, Sarvapuram, Narsampet, Warangal, Telangana-506132. **Also at:** H No1 94, Mangalvaripet, Khanapur, Warangal, TN-506134.**Also available at:** Government of Telangana, Govt AHS Girls, Mudduchakkalapaly, Nallabelly, Warangal, Telangana-506132. **Mr. Gondi Papaiah S/o Saraiah G** H No1 110 10 19, Sarvapuram, Narsampet, Warangal, Telangana-506132. **Also at:** H No 1 94, Mangalvaripet, Khanapur, Warangal, Telangana-506134. **All are available at:** Plot No10, Ward No15, Sarvapuram Revenue Village, Narsampet Muncipality, Narsampet Mandal, Warangal, Telangana-506132. | NA | Semi Finished Residential House with open place to an Extent of 189.20 Sq.yds or 157.88 Sq.Mts. in Survey No 235/• AB, 249/• , 250/1 and 250/2 having plinth area 1073 Sft in Plot No. 10, in Ward No. 15 situated at Sarvapuram Revenue Village, Narsampet Municipality, Narsampet Mandal, Warangal District (Rural), with in the jurisdiction of Joint Sub-Registrar office Narsampet and bounded by: Boundaries of the Schedule Property: East: 40'-0" Feet Road West: Open Plot No. 17 North: Open Plot No.9 South: 40'-0" Feet Road | 06-08-2026 | Rs. 51,26,069.63 (Rupees Fifty One Lakhs Twenty Six Thousand Sixty Nine and Sixty three Paise only) as on 06-08-2026. |
| HOU/HYD K/0923/11 62600,B.O.: Hyderabad | **Mrs. MG Swetha D/o G G Mettala** 1240 Ne, 64th LN, Unit 509, Hills Boro, OR 97124 6619, USA, K.V.Rangareddy, Telangana-500019. **Also available at:** H No 16 116/6/9, Plot No 7/B, Mallareddy Nagar, Beeramguda, Ameenpur, Medak, Telangana-502032.**Also available at:** Intel Corporation Head Quarters, 2200 Mission, Corporate College Blvd, Santa Clara, K.V.Rangareddy, Telangana-500019. **Mr. Naveen Kanduri S/o Narsimha Chary Kanduri** Flat No H 801, Block H, Aparna Cyberzon, Nallagandla, Lane Opp Ratnadeep Supermarket, K.V.Rangareddy, Telangana-500019. **Mr. Donthula Ravikanth S/o Shanker Donthula** 1240 Ne, 64th Ln Unit 509, Hillsboro, Or 97124, Medak, Telangana-502032. **Also Available At:** H No 16 116/6/9, Plot No 7/B, Mallareddy Nagar, Beeramguda, Ameenpur, Medak, Telangana-502032. **All are available at:** H No 4 122/81, P No 81, Kistamma Enclave, Old Alwal, Alwal Village And Mandal, Medchal Malakajgiri, K.V.Rangareddy, Medchal, Telangana-500080. | NA | All That the piece and parcel of the House bearing No.4-122/81, (Currently existing as open plot), on Plot No.81, admeasuring 267 Sq. Yards, or its equivalent to 223.21sq.Mtrs, in Survey No.536 Part, Situated at Kistamma Enclave, Old Alwal, Alwal Village, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana State, and bounded by:- North: H.No.4-122/80, South : House No.4-122/82, East:30' Ft Wide Road West: House No.4-122/66 | 06-08-2026 | Rs. 69,19,854.48 (Rupees Sixty Nine Lakhs Nineteen Thousand Eight Hundred Fifty Four and Forty Eight Paise only) due as on 06-08-2026. |
| NHL/HYD K/0423/11 04622,B.O.: Hyderabad | **Mr. T Srinivas S/o Braham Tammineni** Flat No 301, 3rd Floor, SVS Paradise Bank Colony, Jeedimetla, Medchal Malkajgiri, Hyderabad, Telangana-500055. **Also available at:** H No 7 98, Polamapli, Vatsavai, Krishna District, Andhra Pradesh-521402. **Also Available At: M/s Shilpa Machine Tools,** Behind RCC Sales Pvt Ltd,Plot No10 A Part,Phase IV, Industrial Development Area, Jeedimetla, Medchal Malkajgiri, Hyderabad, TN-500055. **Mrs.Tammineni Rajitha W/o T Srinivas** Flat No 301, 3rd Floor, Svs Paradise Bank Colony, Jeedimetla, Medchal Malkajgiri, Hyderabad, TN-500055.**Also Available At:** H No 2 98, Polamapli, Vatsavai, Krishna District, A.P.-521402. **M/s Shilpa Maching Tools Sole Proprietorship Firm owned and managed by T Srinivas** Behind RCC Sales Pvt.Ltd, Plot No.10 A Part, Phase IV, Industrial Development Area, Jeedimetla, Medchal Malkajgiri, Hyderabad, TN-500055. **All are available at:** Flat No 302, 3rd Floor, Plot No1, Raghavendra Nagar Colony, Jeedimetla Village, K.V.Rangareddy, Quthbullapur, Medchal, Telangana-500090. | NA | All that the Flat No.302 in Third Floor, having area 900 Sq. Feet together with undivided share admeasuring 35 Sq. Yards or equivalent to 29.26 Sq.Mtrs, out 289 Sq. Yards, bearing Plot No.1, in Survey Nos. 192, 193 and 194, Raghavendra Nagar Colony, Jeedimetla Village, Quthbullapur Mandal and Municipality, Ranga Reddy District, and bounded as follows: situated at North: Flat No.302. South: Open To Sky. East: Corridor. West: Open To Sky. | 06-08-2026 | Rs. 29,47,443.14 (Rupees Twenty Nine Lakhs Forty Seven Thousand Four Hundred Forty three and fourteen paise only) as on 06-08-2026. |
| HOU/HYD S/0625/14 06499,B.O.: Hyderabad | **Mr. Balagoni Thirupathi S/o Sudhaker Balagoni** 1 3 31 3, Ahmedguda, Weaker Section Colony, Cherial, Keesar, Hyderabad, Telangana-501301. **Also available at:** Hcl Technologies Ltd, 3rd Floor, Tower 8, Kokapet, K.V.Rangareddy, Hyderabad, Telangana-500075. **Mrs. Balagoni Shirisha W/o Balagoni Thirupathi** 1 3 31 3, Ahmedguda, Weaker Section Colony, Cherial, Keesar, Hyderabad, Telangana-501301. **All are available at:** F No 301, Third Floor, P No 416, Srujana Nilayam, Ward No 8, Block No 7, Agriculture Colony, Karmanghat Village, Saroornagar Mandal, Ranga Reddy District,Hyderabad, Telangana-500070. | NA | All that on Plot No.416, total admeasuring 408 Sq. Yds., or 341.12sq.Mtrs., in Survey No.60 Part, Situated at Ward No.8, Block No.7, Agriculture Colony, Karmanghat Village, Saroornagar Revenue Mandal, Under GHMC L.B. Nagar Circle, Ranga Reddy District and bounded by:-North:20' Wide Road, Neighbours Land, South East:Plot No.417, West: Plot No.415.Schedule-B-Property All that Flat No.301, in Third Floor, of "Srujana Nilayam", having plinth area 2500 Sft., (including Common areas and Car Parking), together with undivided share of land admeasuring 102 Sq. Yards., or 85.28 Sq. Mtrs., (Out of 408 Sq. Yds., or 341.12 Sq. Mtrs.,), constructed in Plot No.416, in Survey No.60 Part, Situated at Ward No.8, Block No.7, Agriculture Colony, Karmanghat Village, Saroornagar Revenue Mandal, Under GHMC L.B. Nagar Circle, Ranga Reddy District and bounded by:- North: Lift, Corridor & Staircase. South: open To Sky. East: open To Sky. West: open To Sky. | 06-08-2026 | Rs.1,06,98,655.26 (Rupees One Crore Six Lakhs Ninety Eight Thousand Six Hundred Fifty five and twenty six paise only) due as on 06-08-2026. |
| HOU/HYD /0523/111 1033, B.O.: Hyderabad | **Mr. Kalyan Chakravarthi Dega S/o Govinda Swamy Dega** H No 8 8 63/1, Road No 4, Green Park Colony, Saroornagar, Hyderabad, TN-500074. **Also available at:** 1 73, T P Palem, Nagalapuram, Chittoor, Andhra Pradesh-517589. **Also available at:** Sri Kalyan Constructions, H No 8 8 63/1, Road No 4, Green Park Colony, Karmanghat, Hyderabad, TN-500074. **Mrs. Srivalli Dega W/o Kalyan Chakravarthi Dega** H No 8 8 63/1, Road No 4, Green Park Colony, Karmanghat, Hyderabad, TN-500074.**Also available at:** 1 73, T P Palem, Nagalapuram, Chittoor, Andhra Pradesh-517589. **M/s Sri Kalyan Constructions Sole ProprietorshipFirm managed by Kalyan Chakravarthi Dega** H No 8 8 63/1, Road No 4, Green Park Colony, Karmanghat, Hyderabad, Telangana-500074. **All are available at:** H.No.17 1391/Id/118, Ward No.17, Block No.1, Industries Department Employees House Building Co Operative Society Ltd Colony, Saidabad, Hyderabad, Telangana-500035. | NA | All that the House bearing Municipal No.17-1-391/ID/118, admeasuring 250 Sq. Yards or 209.10 Sq.Mtrs, having plinth area 1100 Sq. Feets of R.C.C. in Ward No.17, Block No.1, Situated at Industries Department Employees House Building Co-Operative Society Ltd Colony, Saidabad, Hyderabad, Under GHMC, and bounded by:- North:40'-0" Wide Road South:Neighbour's House No.17-1-391/ID/140 East:20'-0" Wide Road West:Neighbour's House No.17-1-391/ID/119 | 06-08-2026 | Rs. 1,26,85,009.68 (Rupees One Crore Twenty Six Lakhs Eighty Five Thousand and Nine and Sixty Eight Paise only) as on 06-08-2026. |
| HOU/WR GL/1223/1 196292, B.O.: Warangal | **Mrs.Thallagally Laxmi D/o Yadagiri Thanda** H No2 6 1335 4, 1st Floor, Bhavani Nagar, Hanamkonda, Bhavani Matha Temple, Hanamkonda, Warangal, Telangana-506001 **Also available at:** H No 2 6 1300 1, Bhavani Nagar, Hanamkonda, Warangal, TN-506001.**Also available at:** Akshaya Boutique and Matching Center, 2 6 1162, Bhavani Nagar, Hanamkonda, Warangal, Telangana-506001. **Mr. Tanda Chinna YadagiriS/o Tanda Narsaiah** H No 2 6 1335 4, 1st Floor, Bhavani Nagar, Hanamkonda, Bhavani Matha Temple, Hanamkonda, Warangal, TN-506001.**Also available at:** H.No1 2 607 23 1 3, Ambedkar Nagar, Near NTR Stadium, LIC Colony Hyderabad, Hymavath Nagar,Hyderabad, Telangana-500029. **M/s Akshaya Boutique And Matching Sole Proprietorship Firm Managed by Thallapally Laxmi** 2 6 1162, Bhavani Nagar, Hanamkonda, Warangal, Telangana-506001. **All are available at:** H No31 3 102, A Part, KomatipallyPlot No 73 Part, Waddepally Revenue Village, Hanamkonda, Warangal, Telangana-506370. | NA | The Semi-Finished R.C.C. Roof House with Open Place property, bearing GWMC.H.No.31-3-102/A (Part) in Plot No.73 (Part) to an extent of 152.77 Sq. Yards equivalent to 127.73 Sq. Meters., in Survey No.819 of Waddepally Revenue Village, Situated at Komatipally, Waddepally, Hanamkonda Mandal, City & District, within the limits of Warangal Municipal Corporation, within the Limits of Registration District Hanumakonda and Jt.Sub-Registrar Warangal (R.O) and within the following: Boundaries East: Open Plot No.29 West:H.No.31-3-102/A (Part) in Plot No.73 (Part) of K. Shirisha North: 30'-0" Wide Road South :H.No.31-3-102/1/D of Tanneeru Srinivas | 06-08-2026 | Rs. 55,07,272.78 (Rupees Fifty Five Lakh Seven Thousand Two Hundred Seventy two and Seventy Eight Paise only) as on 06-08-2026. |
| HOU/WR GL/0922/1 033338, B.O.: Warangal | **Mr. Rasamalla Naresh S/o. Rammurthy Rasamalla** D.No. 25 5 96, Tilak Nagar, Kazipet, Hanamkonda, Near Station, Warangal, Telangana-506003. **Also available at:** D.No. 1 72/9, Khanapuram, Kothur, Warangal District, Telangana-506132. **Also available at:** Dwaraka Mess, D.No. 1 3 180/8, Main Road, Opp Police Station, Kazipet, Warangal District, Telangana-506003. **Mrs. Rasamalla Anusha W/o. Rasamalla Naresh** D.No. 25 5 96, Tilak Nagar, Kazipet, Hanamkonda, Near Station, Warangal, Telangana-506003. **Dwaraka Mess Managed by Rasamalla Naresh** D.No. 1 3 180/8, Main Road, Opp Police Station, Kazipet, Warangal, Telangana-506003. **All are available at:** Open Plot No 22, Sommidi Village, Kazipet Mandal, Hanumakonda District, Warangal, Telangana-506003. | NA | All that the Open Plot No. 22 (Part) (in Kuda layout, D.P. No. 14/2021) to an extent of 200.00 Sq. Yards, (or) equivalent to 167.22 Sq. meters, comprised under the Survey. No's. 230/A, 231/A, 232/A, 233, 236/A/3, 237/A/1, 237/A/2, 237/A/3, 238/1, situated at Somidi Revenue Village, Kazipet Mandal, Hanuamkonda District and within the limits of Greater Warangal Municipal Corporation, and within the jurisdiction of Registration of Joint Sub-Registrar Warangal (R.O), falling under these boundaries: East: 40-0" Wide Road West: Plot No. 31 North: Plot No. 22 (Remaining Part) South: Plot No. 21 | 06-08-2026 | Rs. 11,05,432.32 (Rupees Eleven Lakh Five Thousand Four Hundred Thirty Two and Thirty two Paise only) as on 06-08-2026. |
| NHL/VJW D/0917/42 7654, B.O.: Vijayawada | **Mr. Apatha Srinu S/o. Veeraiah Apatha** SRWA 295, Srinagar Colony, Vijayawada, Andhra Pradesh-520011. **Also available at:** N S S Products, D No 40 25 21/3, Behind SVS Kalyana Mandapam, Narravari Street, Patamatalanka, Vijayawada, Andhra Pradesh-520010. **Mrs. Rajani Apata W/o. Apatha Srinu** Hitech Industries, Plot No 2 3, Gollapudi, Vijayawada, Andhra Pradesh-521225. **Also available at:** SRWA 295, Srinagar Colony, Vijayawada, Andhra Pradesh-520011. **M/s Hitech Industries Sole Proprietorship Firm owned and managed by Rajani Apata** Plot No 2 3, Gollapudi, Vijayawada, Andhra Pradesh,521225. **M/s N S S PRODUCTS Sole Proprietorship Firm owned and managed by Apatha Srinu** D No 40 25 21/3, Behind SVS Kalyana Mandapam, Narravari Street, Patamatalanka, Vijayawada, Andhra Pradesh-520010. **All are available at:** Door.No.26-2-66/1, Beside Inox Theatre, Gandhi Nagar, Hi-Tech Mineral Water, Andhra Ratna Road, Vijayawada, Krishna District,Andhra Pradesh-520003. | NA | ITEM No. 1 First schedule (Doct. No.7749/2013, SRO Vijayawada) An extent of 175 Sq.yds of site along with a shed therein bearing Door No.26-2-66/1, New Asst.No.110195, Municipal Ward No.18, Present Municipal Ward No.13, Revenue Ward No.8, Block No.28, N.T.S.No. 785, Andhra Ratna Road, Gandhinagar, Vijayawada Municipal Corporation Area, Vijayawada District Registrar, Vijayawada, Krishna Dist., being bounded by :- East: Property of Urvasi Inox Theatre South: Property of Apathi Srinivasa Rao alias Srinu West: Property A.V.Fjabhuaangm sold to Karri Veera Reddy North: Municipal Corporation Road called as Andhra Ratna Road ITEM No. 2 (Doct.No.10920/2008, SRO Vijayawada) An extent of 91-66 Sq.yds., (76-63 Sq.mts) of site along with a shed therein bearing Door No.26-2-66, New Asst.No.110194, Old Asst. No. 14486, Municipal Ward No. 18, Revenue Ward No.8, Block No.28, N.T.S.No. 785, Andhra Ratna Road, Gandhinagar, Vijayawada Municipal Corporation Area, Vijayawada District-Registrar, Vijayawada, Krishna Dist., being bounded by:- East: Property of Urvasi Theatre South: Property of Karri Veereddy and brothers West: Property sold to Jayaram Theatre North: Property of Karri Ramam ITEM No. 3 (Doct.No. 9114/2003, SRO Vijayawada) An extent of 72-6 Sq.yds., (60-70 Sq.mts) of site along with a R.C.C. Building therein bearing Dr.No.26-2-66/1, Present Door No.26-1-13B, Present Asst.no.14436C, Old Asst.No. 14486, Municipal Ward No.19, Revenue Ward No.8, Block No.28, N.T.S.No. 785, Sambamurthy Road, Gandhinagar, Vijayawada Municipal Corporation Area, Vijayawada District-Registrar, Vijayawada, Krishna Dist., being bounded by :- East: Property of Urvasi Theatre South: Property of Karri Rami Reddy etc., West: Remaining Property Karri Leela Lakhmi Kameswari and others North: Property of Karri Narsireddy and sons Item No. 4 (Doct.No.141/1987, SRO Vijayawada) An extent of 54-39 Sq.yds., (45-47Sq.mts) of site consisting of two items along with R.C.C. Building therein bearing Door No.26-1-13/B, Asst. No.14486C, Municipal Ward No.18, Revenue Ward No.8,Block No.28, N.T.S. No.785, Andhra Ratna Road, Gandhinagar, Vijayawada Municipal Corporation Area, Vijayawada District Registrar, Vijayawada, Krishna Dist., being bounded by:- 1st portion item: 41-19Sq.yds East: 3rd item Passage South: Remaining Property of Karri Padmanabha Reddy West: Remaining Property Karri Padmanabha Reddy North: Property of Karri Veera Reddy and 2nd item 2nd portion: 13-2 Sq.yds East: 3rd item passage South: 1st item West: Property Karri Veera Reddy North: Property of Karri Padmanabha Reddy 3rd portion: 23sq.yds of passage East: Compound wall of this property adjacent to Urvasi Theatre South: Passage West: 1st and 2nd item North: Passage | 11-08-2026 | Rs. 4,90,91,404.32 (Rupees Four Crore Ninety Lakhs Ninety-One Thousand Four Hundred Four and Thirty-two Paise Only) as on 11-08-2026. |
| HOU/WR GL/0524/1 261672, B.O.: Warangal | **Mrs. Soma Shiva Srinivas S/o. Mallesham Soma** H No 18 3 193, Ursu Khila, Subhash Nagar, Karimabad, Warangal, Telangana-506002. **Also available at:** Bhadrakali Purified Drinking Water Plant, H No 18 3 193, Subhash Nagar, Ursu Khila, Warangal, Telangana-506002. **Mrs. Soma Shravya W/o. Soma Shiva Srinivas** H No 18 3 193, Ursu Khila, Subhash Nagar, Karimabad, Warangal, Telangana-506002. **Both are available at:** Open Plot No 09, Kadipikonda Revenue Village, Kazipet Mandal, Hanamkonda, Telangana-506003. | NA | The the Plot No.09, to an extent of 204.59sq. Yards or 170.56 Sq. Meters, Survey No.s 409/B/1/1/1, 409/B/1/2, 409/B/2, 414/A/1,414/A/2, 414/B/1, 414/B/2, 414/C, 414/D/1, 415/A & 415/B/2, of Kadipikonda Revenue Village. The approved plan and Layout Proceedings issued vide TS-b Pass, LP No.0266/LO/3006/2023, in layout venture known as "M/s. Modern Infra Structures And Developers" situated at Kadipikonda Village, Kazipet Mandal, Hanumakonda District, within the limits of Greater Warangal Municipal Corporation, Boundaries: East: Land Of Thota Anil, Thota Kumar And Thota Papaiah West: 33'-0" Wide Road North: Plot No.10 South: Plot No.08 | 29-07-2026 | Rs. 25,29,059.00/- (Rupees Twenty-Five Lakh Twenty-Nine Thousand and Fifty-Nine only) due as on 29-07-2026 |

**Place:- Hyderabad, Dated:- 01.09.2026** **Authorized Officer, (M/s PNB Housing Finance Ltd.)**



# జనగణనలో కులగణన చేయాలి

### మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి
### లోక్ ఆందోళన్ న్యాస్ డిమాండ్

**మన తెలంగాణ/విద్యానగర్:** దేశ వ్యాప్త జనగణనలో భాగంగా కుల గణన చేపట్టి ఓబీసీల లెక్కలు తేల్చాలని లోక్ ఆందోళన్ న్యాస్ కార్యనిర్వాహణ అధ్యక్షురాలు కల్పనా ఐనాదార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణన, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, న్యాయవ్యవస్థలో పారదర్శకత వంటి డిమాండ్లతో మంగళవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద లోక్ ఆందోళన్ న్యాస్ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. లోక్ తాంత్రిక్ న్యాయ అభియాన్ పేరుతో నిర్వహించిన ఈ ఆందోళనలో కల్పనా ఐనాదార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఓబీసీ లెక్కలు తేల్చి, వారి జనాభాకు అనుగుణంగా ఎందుకు వాటా ఇవ్వరని ప్రశ్నించారు. జనగణనలో కులగణనపై 15 రోజులలోగా స్పందించాలని, లేదంటే కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి కమల్‌నాథ్ తావరి, బాంబే హైకోర్టు అడ్వకేట్ శిల్పా మడ్డీ పవార్, న్యాయవాది అశ్వాక్, తెలంగాణ రక్షణ సేన జాతీయ ప్రతినిధి ఆకాష్ కొల్లూరు సహా పలువురు ప్రముఖులు, న్యాయ నిపుణులు సభలో మాట్లాడారు. ఓబీసీ రిజర్వేషన్లు, 33 శాతం మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకు ఉపకోటా, దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి, నియోజకవర్గాల పునర్విభజన వల్ల కేంద్ర సానుకూలంగా స్పందించాలన్నారు.2027 జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్‌ను చేర్చకపోవడం వల్ల నిజమైన రిజర్వేషన్లకు అవసరమైన సమగ్ర సమాచారం అందుబాటులోకి రాకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా ప్రస్తుత పార్లమెంటులో ఓబీసీలకు ఉన్న 3.19 శాతం సీట్ల వాటా మరింత పెరగాలి తప్ప తగ్గకూడదని, దేశంలోని ప్రతి రాష్ట్రానికి శాసన వ్యవస్థలో సమాన ప్రాధాన్యం కల్పించేలా నిర్ణయాలు తెలంగాణ రక్షణ సేన ప్రతినిధులు డిమాండ్ చేశారు.

# నగరంలో ఇద్దరి ఆత్మహత్య

### వివిధ కారణాలతో ప్రాణాలు తీసుకున్న బాధితులు

**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** వివిధ కారణాలతో నగరానికి చెందిన ముగ్గురు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఇల్లు శుభ్రంగా లేదని మనస్తాపంతో జూబ్లీహిల్స్‌లో మహిళ, రాజేంద్రనగర్‌లో చదవడంలేదని తండ్రి మందలించడాని బాలుడు, ఏపిలోని ప్రొద్దుటూరుకు చెందిన దాట్ల చంద్రావతి(38), భర్త, పిల్లలతో కలిసి షేక్‌పేట సమీపంలోని నక్షత్రాబాయ్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. చంద్రావతి భర్త సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం చంద్రావతి పని నిమిత్తం బెంగళూరుకు వెళ్లి సోమవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చింది. ఇంట్లోకి రాగానే ఎక్కడి చెత్త అక్కడే ఉండడం, ఇల్లంత అపరిశుభ్రం వాతావరణంలో దుర్వాసన వస్తుండడాన్ని చూసి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. భర్త, పిల్లలు ఇంట్లో ఉండగానే తన గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రాజేంద్రనగర్, బస్సీలాల్‌నగర్‌కు చెందిన బాలుడు ప్రశాంత్(14) చదవక పోవడంతో తండ్రి మందలించాడు. తర్వాత తన కూతురిని హాస్టల్ దింపేందుకు ఆటోలో వెళ్లిపోయాడు. అక్కడికి వెళ్లిన తర్వాత బాలుడికి ఫోన్ చేసినా స్పందించలేదు. వెంటనే ఇంటికి వచ్చిన బాలుని తండ్రి ఇంట్లోకి వెళ్లి చూడగా ఉరివేసుకుని ఉన్నాడు. వెంటనే కిందికి దింపి ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

# హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

### రూ. 21 లక్షల విలువైన ఆయిల్ స్వాధీనం

**మన తెలంగాణ/సిటీ బ్యూరో:** హాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను జూబ్లీహిల్స్ టాస్క్‌ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.21లక్షల విలువైన 1.710 లీటర్ల హాష్ ఆయిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం...ఎపిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు, చినలబుడుకు చెందిన పొద్దు మోహన్ రావు , టి. బిస్తుదాస్ (27) వ్యవసాయం చేస్తున్నారు. ఇంటర్ వరకు చదివిన పొద్దు మోహన్ రావు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు కొనసాగించలేకపోయాడు. జీవనోపాధి కోసం వ్యవసాయం చేయడంతో పాటు ఆటో నడుపుకుంటూ విశాఖపట్నం వరకు ప్రయాణికులను తీసుకెళ్లేవాడు. అయితే వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా సంపాదించడానికి హాష్ ఆయిల్ విక్రయించాలని ప్లాన్ వేశాడు. ఈ క్రమంలో ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా పడువ మండలం చంపాగుడ గ్రామానికి చెందిన వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ వ్యక్తి తాను హ్యాష్ ఆయిల్ విక్రయిస్తుంటానని, కొనుగోలుదారులు ఎవరైనా ఉంటే చెప్పాలని కోరాడు. తనకు పరిచయం ఉన్న టి. బిస్తుదాస్ , తన సమీప గ్రామానికి చెందిన మరొక వ్యక్తిని సంప్రదించాడు. హైదరాబాద్‌లోని వినియోగదారులకు హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తే మంచి లాభాలు వస్తాయని తెలుసుకుని, గత నెల 30వ తేదీన ఒడిశాలోని వ్యక్తి వద్ద నుండి 1.710 లీటర్ల హ్యాష్ ఆయిల్‌ను కొనుగోలు చేశారు. దానిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు రైలులో ఇద్దరు వచ్చారు. నగరానికి వచ్చిన ఇద్దరు ఎస్ఆర్ నగర్‌లోని వాటర్ ట్యాంక్ లైన్ వద్ద కొనుగోలుదారుల కోసం వేచి చూస్తుండగా పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే అక్కడికి వెళ్లిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఛత్రపతి యాదేందర్, జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై డి. రవి రాజ్, ఎస్.ఆర్. నగర్ పోలీసులు పట్టుకున్నారు.

# రిజిస్ట్రేషన్‌కు లంచం తప్పదా?

- ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో యథేచ్ఛగా అక్రమ వసూళ్ల ఆరోపణలు
- ప్రతి డాక్యుమెంట్‌కు రూ.2 నుంచి రూ.5 వేల వరకు అదనపు వసూళ్లంటూ తీవ్ర విమర్శలు
- పీర్జాదిగూడ యుఎల్‌సి ప్లాట్ రిజిస్ట్రేషన్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి
- చర్యలు లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ముందు ఆందోళనలు
- తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ హెచ్చరిక

**మన తెలంగాణ/ఉప్పల్:** రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే అధికారిక ఫీజులతో పాటు అదనంగా డబ్బులు చెల్లించాల్సిందేనా..? సామాన్య ప్రజల చెమటోడ్చి సంపాదించిన సొమ్ముపై అక్రమ వసూళ్ల దందా జరుగుతోందా..? అనే ప్రశ్నలు ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై వస్తున్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో చర్చనీయాంశంగా మారాయి. ప్రతి డాక్యుమెంట్‌కు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు డాక్యుమెంట్ రైటర్ల ద్వారా అదనపు వసూళ్లు జరుగుతున్నాయని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగోని ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. పీర్జాదిగూడ పరిధిలోని సర్వే నెంబర్లు 39, 43, 44లకు సంబంధించిన ఓ అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్ అర్బన్ ల్యాండ్ సీలింగ్ సమస్యలో ఉన్నప్పటికీ గతంలో రిజిస్ట్రేషన్ జరిగిందని, అదే అపార్ట్‌మెంట్‌లోని మరో ప్లాట్ విషయంలో మాత్రం ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయబోమని చెబుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఒకే అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్లకు రెండు రకాల నిబంధనలు ఎలా అమలవుతున్నాయో ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలను నేరుగా ప్రశ్నిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. అధికారికంగా చెల్లించే ఫీజులకు అదనంగా ఎంత మొత్తం డిమాండ్ చేస్తున్నారనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం నిర్ణయించిన అధికారిక ఫీజులు ఉన్నప్పటికీ అదనంగా నగదు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎందుకు విచారణ చేయడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యు ఎల్ సి సమస్య ఉన్న ప్లాట్ రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందన్నారు. పీర్జాదిగూడలో సంబంధిత అపార్ట్‌మెంట్‌లో ఒక ప్లాట్ రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇచ్చి, అదే తరహా మరో ప్లాట్‌ను తిరస్కరించడానికి కారణాలేమిటి? అని ఫైర్ అయ్యారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో డాక్యుమెంట్ రైటర్ల ద్వారా అదనపు డబ్బులు వసూలవుతున్నాయనే ఆరోపణలపై విచారణ జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా? అని ప్రశ్నించారు. బాధితుల నుంచి నేరుగా విచారణ చేపట్టాలి బాధితుల నుంచి నేరుగా వివరాలు సేకరిస్తారా? ప్రతి రోజు రిజిస్ట్రేషన్ కోసం వస్తున్న ప్రజలను విచారించి అక్రమ వసూళ్లపై వాస్తవాలను బయటకు తీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నాగోని డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణలు నిజమని విచారణలో తేలితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటూ ప్రజలను అదనపు డబ్బుల కోసం ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని నాగోని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని డిమాండ్ చేశారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న అవకతవకలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఉప్పల్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వస్తున్న అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ముందు ధర్నాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రతి పనికీ ఏదో ఒక సాకు చెబుతూ ప్రజలను రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారనే ఆరోపణలు ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో ఉన్న డాక్యుమెంట్లకూ అనవసర అభ్యంతరాలు చెబుతూ జాప్యం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయ్యే పని కూడా సకాలంలో చేయకుండా ప్రతి పనికి కొత్త కొత్త కుంటి సాకులు చెబుతూ ప్రజలను నరకయాతన పెట్టడం ఎందుకు అని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగోని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించేందుకా..? లేక చిన్నచిన్న సాకులు చూపుతూ వారిని ఇబ్బందులకు గురిచేసేందుకా..? అని ప్రశ్నిస్తున్నారు. పారదర్శకంగా, నిర్ణీత సమయంలో రిజిస్ట్రేషన్ సేవలు అందించాల్సిన అధికారులు ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం: మేడ్చల్ డీఆర్ హామీ**

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ చిట్టిమల్ల అశోక్ హామీ ఇచ్చినట్లు నాగోని ప్రవీణ్ కుమార్ తెలిపారు. అవినీతి ఆరోపణలను డిఆర్ దృష్టికి తీసుకెళ్లగా మంగళవారం ఆఫీసును సందర్శించిన అశోక్ కు ఆఫీసులో జరుగుతున్న విషయాలపై వెల్లడించినట్లు పేర్కొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### మధు యాస్కీ గౌడ్

**మనతెలంగాణ/ఎల్బీనగర్ :** ప్రజా ప్రభుత్వం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటి ఛైర్మన్ , మాజీ ఎంపి మధు యాస్కీ అన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలో జానకి ఎంక్లేవ్ కాలనీలో మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో సుమారు రూ.40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు ,డ్రైనేజీ పనులకు మధు యాస్కీ గౌడ్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రేవంత్‌రెడ్డి దీవించాలని, ఎల్బీనగర్‌లో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,శాలిని ,వసంత ,రాజేశ్వరి ,మహేశ్వరి ,జ్యోతి , ప్రవీణ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# నిషేధిత స్టెరాయిడ్ ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

**మన తెలంగాణ/శేరిలింగంపల్లి:** నిషేధిత స్టెరాయిడ్ ఇంజక్షన్స్ విక్రయిస్తున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నుండి 227 స్టెరాయిడ్ ఇంజక్షన్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం వద్ద ఇద్దరు వ్యక్తులు నిషేధిత ఇంజక్షన్స్ అమ్ముతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అనుమానస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని పరిశీలించగా వారి వద్ద ఒక కాటన్ బాక్స్ లభించింది. దాని ఓపెన్ చేసి చూడగా బాక్స్‌లో 227 స్టెరాయిడ్ ఇంజక్షన్ బాటిల్స్ గుర్తించారు. ఒక్కో బాటిల్ 10 మిల్లీమీటర్ చొప్పున నింపి ఉంది. నిందితుల్లో మెడికల్ రిప్రజెంటేడ్‌గా పనిచేస్తున్న సారా సాయిరాం (39), జిమ్ ట్రైనర్‌గా పనిచేస్తున్న కుంచాల రవీందర్ (25) లను అరెస్ట్ చేశారు. వారి నుండి సుమారు 96,475 రూ. విలువ గల స్టెరాయిడ్ ఇంజక్షన్స్ స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.